అబ్బబ్బ దెబ్బలకు తాళలేర.. రామప్ప గొబ్బున నన్నాదుకోరా... ॥ 2 ॥ ఆదుకోరా, నన్నాదుకోరా...

వరహాలు మొహరీలు జమచేసికదరా.. పరిచారకులకు నే పంచితి కదరా... ॥ 2 ॥

అబ్బబ్బ దెబ్బలకు తాళలేర.. రామప్ప గొబ్బున నన్నాదుకోరా... ఆదుకోరా, నన్నాదుకోరా...

పరులకొక్కరువ్వ యీలేదు గదరా... పరమాత్మ నీ పాదములే నమ్మినానురా... ॥ 2 ॥

అబ్బబ్బ దెబ్బలకు తాళలేర.. రామప్ప గొబ్బున నన్నాదుకోరా... ఆదుకోరా, నన్నాదుకోరా...

కొరడాలు తీసుక కొట్టిరిగదరా... హరసుత గోవింద హరి తాళలేరా... ॥ 2 ॥

అబ్బబ్బ దెబ్బలకు తాళలేర.. రామప్ప గొబ్బున నన్నాదుకోరా... ఆదుకోరా, నన్నాదుకోరా...

ఆత్మలోపల నిన్ను నెరనమ్మినారా... శరణాగతత్రాణ బిరుదేమైనదిరా... ॥ 2 ॥

అబ్బబ్బ దెబ్బలకు తాళలేర.. రామప్ప గొబ్బున నన్నాదుకోరా... ఆదుకోరా, నన్నాదుకోరా...

శరధి బంధించిన శౌర్యమెక్కడరా... రాక్షస సంహార రక్షింపవేరా... ॥ 2 ॥

అబ్బబ్బ దెబ్బలకు తాళలేర.. రామప్ప గొబ్బున నన్నాదుకోరా... ఆదుకోరా, నన్నాదుకోరా...

రామ భద్రాద్రి శ్రీరామ రామా... నీ నామమెప్పుడు భజయించితి గదరా...

రామదాసుని ఇటుల చేయించి తేరా...

రామ భద్రాద్రి శ్రీరామ రామా... నీ నామమెప్పుడు భజయించితి గదరా...

రామదాసుని ఇటుల చేయించి తేరా...

అబ్బబ్బ దెబ్బలకు తాళలేర.. రామప్ప గొబ్బున నన్నాదుకోరా... ॥ 2 ॥ ఆదుకోరా, నన్నాదుకోరా...

www.telugulyrics.org